విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం 05 జనవరి 2024 8 పేజీలు

నేడు చంద్రబాబు రాక

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు :

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని 25 పార్లమెంట్ స్థానాల్లో సభ నిర్వహణల్లో తెలుగుదేశం పార్టీ నిర్ణయం తీసుకుంది. దీనిలో భాగంగా రా.. కదిలి రా.. అంటూ ఎన్నికల శంఖారావంకు నేడు కనిగిరిలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు సభ ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించి స్థానిక తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు సంయుక్తంగా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు లక్ష మంది జనాభా సమీకరించే పనిలో నిమగ్నమయ్యారు. ఉమ్మడి పార్లమెంట్ పరిధిలోని తెలుగుదేశం పార్టీ నేతలందరూ సభ విజయవంతంపై దృష్టి సారించారు. గత వారం రోజుల నుంచి సభ ఏర్పాట్లతో పాటు జన సమీకరణపై దృష్టి పెట్టారు. ఎన్నికల శంఖారావంగా జరిగే ఈ బహిరంగ సభకు జిల్లాలోని పశ్చిమ ప్రాంత ప్రజల మనోభావాలకు అనుగుణంగా వెలుగొండ ప్రాజెక్టు సాధన సభగా నామకరణంగా చేసి జిల్లాలోని ప్రధాన సమస్యలను ఫోకస్‌గా చేయనున్నారు. వైయస్ఆర్ సీపీ అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గడిచిన ఐదేళ్లలో వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయకపోగా ఈ ప్రాంతంలోనే ట్రిబుల్ ఐటి, నిమ్జ్, యూనివర్శిటీ వంటి

మిగతా 2 లో ...

- రాత్రికి జిల్లాలోనే బస
- రా..కదిలిరా.. శంఖారావంకు శ్రీకారం
- ముమ్మర ఏర్పాట్లు చేసిన టీడీపీ శ్రేణులు
- ఎన్నికల అజెండాతో జరగనున్న సభ
- అందరి దృష్టి ఈ సభపైనే
- లక్షకు పైగా జన సమీకరణలో నేతలు

వైసీపీలో తిరుగుబాటు

విశాలాంధ్ర బ్యూరో, బాపట్ల :

జిల్లా వ్యాప్తంగా వైసీపీలో తిరుగుబాటు మొదలైంది. నేతల తీరుపై అసమ్మతి వెళ్లగక్కటంతో పార్టీ నేతలు బెంబేలెత్తుతున్నారు. వైసీపీ స్థానిక నాయకత్వం విధానాలు నచ్చక జడ్పీటీసీ స్థాయి నుంచి వార్డు మెంబర్ల వరకు టీడీపీలోకి వరస కడుతున్నారు. మరోవైపు వైసీపీ నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు, స్థానిక సంస్థల్లో పోటీ చేసినవారు, పార్టీలో వివిధ హోదాల్లో ఉన్న వారు సైతం టీడీపీ కండువా కప్పుకోవటం వైసీపీ వర్గాల్లో కలవరం మొదలైంది. వైసీపీకి ప్రధాన ఓటర్లుగా ఉన్నా ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలు పార్టీ మారటం చర్చనీయాంశమైంది.

5లో

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి — 2 లో..

మున్సిపల్ వర్కర్లకు అండగా ఉంటాం : దామచర్ల — 4 లో..

రా..కదలిరా.. బహిరంగ సభకు సర్వం సిద్ధం — 4 లో..

అణచాలని చూస్తే మరింత ఉధృతం చేస్తాం — 8 లో..

ఇచ్చిన హామీ నెరవేర్చండి

విశాలాంధ్ర - చీరాల : పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను మునిసిపల్ కార్మికులు నెరవేర్చమంటున్నారని అవేమి గొంతెమ్మ కోరికలు కాదని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు.పట్టణంలో మునిసిపల్ వర్కర్స్ భారీ ర్యాలీ నిర్వహించి, భిక్షాటన చేస్తూ నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ అధికారంలోకి రాగానే 26 వేలు జీతాలు పెంచుతామని నాలుగేళ్ళ గడచిన నేటికి పెంచలేదన్నారు.కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రభుత్వానికి సేవ చేసిన కార్మికులపై ఈ వివక్ష తగదన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పారిశుద్ధ్య కార్మికులను రెగ్యులర్ చెయ్యాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం చిత్తశుద్ధితో నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్మికులు చేపట్టిన ఈ నిరసనలకు జాతీయ చేతివృత్తుల ఐక్య వేదిక పార్టీ నాయకులు శీలం వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోటి దాసు, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు అచ్యుతుని బాబు రావు, సీపీఎం నాయకులు నలతోటి బాబూరావు,జిల్లా నాయకులు మాల్యాద్రి,ఎబు,మేరిమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమర శంఖారావం సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమర శంఖారావం సభను జయప్రదం చేయాలని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య,దేవిరెడ్డి ఘునాథ్ కాశిరెడ్డి,గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, చావలి వెంకటేశ్వర్లు,గంగిరెడ్డి రమేష్ రెడ్డి,విద్యా కమిటీ చైర్మన్ సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి,విద్యా కమిటీ చైర్మన్ తాతిరెడ్డి వీర నారాయణరెడ్డి, దేవిరెడ్డి రాజా రామిరెడ్డి, గాయం కృష్ణారెడ్డి, కోటపాటి శేషయ్య,బ్రహ్మంగౌడ్, సానికొమ్ము బ్రహ్మారెడ్డి,కూడలి దశరథ, బాల నారాయణ యాదవ్, పెంచికల రామకృష్ణ, యలనాటి చిన్న కోటయ్య, బలసాని కోటయ్య, మాసేపోగు ఎర్రయ్య,శ్యామల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కనిగిరి పట్టణంలోని నేడు కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని సివిఎస్ పురం రోడ్డు వద్ద ఉన్న టిట్కో గృహాల వద్ద జరిగే భారీ బహిరంగ సభకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కనిగిరి విచ్చేయుచున్న సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, వేలాది సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని వారు కోరారు.

సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి పట్టణంలో జరుగు ఎన్నికల శంఖారావం భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి, యారవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం మండలంలోని పడమర కట్టకింద పల్లె గ్రామంలో టిడిపి కార్యకర్తల సమావేశం జరిగింది. కార్యక్రమంలో మండల పరిశీలకులు జాంబపురం రమణారెడ్డి, అడుసుమల్లి ప్రభాకరరావు, గట్ల కొండారెడ్డి, యస్.డి అమీర్ బాబు, ఇర్రి కోటిరెడ్డి, గోళ్ళ వీరబాబు,తిరివీధి చంద్ర, కావేరి రసూల్, కాకర్ల ప్రసాద్,గుంటక శివరామయ్యా, గడ్డి వెంకటేశ్వర్లు, ఆరేతోటి వెంకటేశ్వర్లు, డికాల జయనందం,దావీదు,సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు చంద్రబాబు రాక

(మొదటిపేజీతరువాయి)

వాటినిఏర్పాటు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందింది. మరోపక్క ఫ్లోరైడ్ సమస్య, ప్రాజెక్టు పనులు నత్తనడకన నడుస్తున్నాయి. జిల్లాలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉంది. కనీసం రోడ్లు కూడా ఈ ప్రభుత్వంలో వేయని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో జిల్లాలో రా. కదిలి రా... తొలి బహిరంగ సభను కనిగిరిలో ఏర్పాటు చేయాలని చంద్రబాబు నాయుడు భావించడం తదనుగుణంగా జిల్లా నేతలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం సాయంత్రం స్థానిక టీడీపీ ఇన్చార్జి ముక్కు ఉగ్రనరసింహారెడ్డితో పాటు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్, టీడీపీ యువనేత దామచర్ల సత్య, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో పాటు మిగిలిన నియోజకవర్గ ఇన్చార్జిలు సభ ఏర్పాట్లను పరిశీలించారు. సభ అనంతరం రాత్రికి చంద్రబాబు నాయుడు కనిగిరిలో బస చేయనున్నారు. వచ్చే ఎన్నికల్లో ఏ నియోజకవర్గం నుంచి ఎవరు బరిలో దిగాలి అనే దానిపై దిశ నిర్దేశం చేయనున్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర - జరుగుమల్లి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పెన్షన్ పెంపు పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక జరుగుమల్లి మండలం యంపిడిఓ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ఆదిమూలపు సురేష్ పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రజల వద్ద కే పాలన తీసుకొని రావాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన అనేక పథకాలు ప్రజలందరికి చేరువ కావాలని ఆ విధంగా మనమందరం పని చేయాలని ఆయన అన్నారు. కావున నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిసి కట్టుగా పని చెయ్యాలని, అలాగే దేశంలోనే మన రాష్ట్రంలో అత్యధికంగా పింఛన్ రూ.3 వేలకు పెంచి ఇస్తూ మాట నిలబెట్టుకున్నారని అన్నారు. అనంతరం పెన్షన్ పంపిణీ కార్యక్రమం మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బత్తిన మనోహర్, సర్పంచ్ పునారావు, ఎంపిపి బెల్లం నిర్మల, యంఆర్ఓ ఉషారాణి, నాయకులు సత్యనారాయణ, వైస్ ఏంపిపి పులి బిక్షాలు, ఎంపిడిఓ జలజక్షి, మండల నాయకులు దుంపా అనీల్రెడ్డి, శంకరరెడ్డి వివిధ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ఎస్టీయు సేవలు ఎనలేనివి

విశాలాంధ్ర - కొల్లూరు : ఉపాధ్యాయ సమస్యల పరిష్కరించే విషయంలో ఎస్టీయు సేవలు ఎనలేనివని కొల్లూరు తహశీల్దార్ ఎ. శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఐ.సత్యనారాయణరావు అన్నారు. గురువారం కొల్లూరు రెవెన్యూ కార్యాలయంలో ఎస్టీయు నూతన సంవత్సర క్యాలెండర్, డైరి, గోడపత్రిక, పాకెట్ బుక్ల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎస్టీయు పోరాట పటిమ ఎనలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్టీయు కొల్లూరు మండల నాయకులు బి. శ్రీనివాసరావు, కె.నాగరాజు, జి.రాజేంద్రకుమార్లు పాల్గొన్నారు.

చంద్రబాబు సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : నేడు కనిగిరిలో జరగనున్న చంద్రబాబు మహాసభను విజయవంతం చేయాలని మార్కాపురం టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మండల టిడిపి అధ్యక్షుడు ఎం బాబురావు పిలుపునిచ్చారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల నుంచి టిడిపి గ్రామ కమిటీ బూత్ కమిటీ అధ్యక్షులుయూనిట్ ఇన్చార్జులు క్లస్టర్ ఇన్చార్జిలు టిడిపి నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలన్నారు.

స్ట్రాంగ్ రూమ్స్ కౌంటింగ్ సెంటర్లు పరిశీలన

విశాలాంధ్ర - బాపట్ల : ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాల్సి ఉందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ సెంటర్ల ఏర్పాటు కొరకు స్థానిక వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని వ్యవసాయ కళాశాల భవనాన్ని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, ఎస్పీ వకుల్ జిందాల్ కలిసి గురువారం పరిశీలించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎం, వివిప్యాట్స్, కంట్రోల్ యూనిట్లను పటిష్టంగా భద్ర పరచాలని కలెక్టర్ చెప్పారు. ఎన్నికల నిర్వహణ ప్రాంతాలలో ఆయన పర్యటించారు.

సంక్షేమంతోనే ముందుకు వెళదాం - మంత్రి సురేష్

విశాలాంధ్ర-శింగరాయకొండ : సంక్షేమంతోనే రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళుతుందని మంత్రి కొండెపి నియోజకవర్గ ఇన్చార్జి ఆదిమూలపు సురేష్ అన్నారు. గురువారం వైయస్ఆర్ పెన్షన్ కానుక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.3వేలకు పెన్షన్ పెంచి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అని అన్నారు. వివక్షకు తావు లేకుండా అర్హతే ప్రామాణికంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. పేదల పక్షపాతి పేదల ఆపద్బాంధవుడు సీఎం జగనన్న అన్నారు. డిప్యూటీ కలెక్టర్ జిల్లా వైస్ జడ్పీటీసీ వెన్నా బత్తిన అరుణ, మండల అభివృద్ధి అధికారి జమీవుల్లా, ఎంపీపీ శోభారాణి, వైస్ ఎంపీపీ షేక్ షకీలా, వైస్ వైసీపీ మండల అధ్యక్షులు సామంతుల రవికుమార్రెడ్డి, ఏపీఓ సుధాకర్, పటేల్, ఎనమల మాధవి, సర్పంచి వనజ పాల్గొన్నారు.

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జివారి కోర్టు, ఒంగోలు

EP No.19/2018 in O.S.No.226/2015

మార్నేని శ్రీనివాసరావు - డి.హెచ్.ఆర్.

మరియు

చెరుకూరి శేషయ్య - జె.డి.ఆర్.

వేలం ప్రకటన

పై నెంబరు ఇ.పి.ని డిక్రీ హోల్డరు దావా బాకీని రాబట్టుకొను నిమిత్తము దాఖలు చేయగా, పై కోర్టువారు జెడిఆర్‌కు చెందిన క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని **తేది : 1-2-2024**న ఉదయం గం.10.30ని॥ల నుండి వేలం జరుపబడునని ఇందుమూలంగా యావన్మందికీ తెలియచేయడమైనది.

షెడ్యూలు : ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్ ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్ మద్దిపాడు మండలం మరియు మద్దిపాడు గ్రామ పంచాయతీ సర్వే నెంబరు 87, విస్తీర్ణము 240.4/9 చ॥గజములకు (యం.11 సెంట్ల ఖాళీ ప్రదేశంలోని) హద్దులు : **తూర్పు:** ఈమని ప్రకాశరావు గారి ఆస్తి - ఈ దిశ 29 అడుగుల 8 అంగుళములు, **దక్షిణం:** నాగం బాల కోటేశ్వరరావు గారి ఆస్తి - ఈ దిశ 73 అడుగులు. **పడమర:**పంచాయతీ బజారు - ఈ దిశ 29 అడుగులు 7 1/2 అంగుళములు, **ఉత్తరం :** 6 అడుగుల జాయింటు బజారు - ఈ దిశ 73 అడుగులు. పై హద్దులలోని 2164 చ॥ అడుగులు లేక 30 గదుల 4 చ॥ అడుగులు లేక 240 4/9 చ॥గజములు ఖాళీస్థలం.

వేలం తేది : 1-2-2024

డిహెచ్ఆర్ విలువ : రు.200000.00

అమీనా విలువ : రు.300000.00

కోర్టువారి ఉత్తర్వులతో

యం.గంగాధరరావు, బి.ఎ., బి.ఎల్.
కె.శివప్రసాదరావు, బి.ఎస్సీ, బి.ఎల్.,
డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్లు,
సెల్ : 9866729690.

చంద్రబాబు సభకు తరలిరావాలి

- ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర-గిద్దలూరు : కనిగిరి పట్టణంలో నేడు శుక్రవారం సాయంత్రం జరిగే టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు గిద్దలూరు నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో తరలిరావాలని టీడీపీ శ్రేణులకు అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. గిద్దలూరు-నంద్యాల రోడ్డులోని లక్ష్మి డైరీ మిల్క్ ప్రాంగణంలో గురువారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం

- పానెం హనిమిరెడ్డి

విశాలాంధ్ర - బల్లికురవ : రాష్ట్రంలో కుల, మతాలకు పార్టీలకతీతంగా అర్హులైన పేద ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించటమే కాకుండా పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారు అని అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పానెం హనిమిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో నూతనంగా మంజూరైన పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హనిమిరెడ్డి పాల్గొని మాట్లాడారు.

షర్మిల రాకతో కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు

విశాలాంధ్ర-తాళ్లూరు : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి కుమార్తె వైయస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడంతో దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు గురువారం సంబరాలు చేసుకున్నారు. వైయస్ షర్మిల గురువారం ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ పెద్దలు సోనియా గాంధీ, ఖర్గే తదితరుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్‌కు జవసత్వాలు వచ్చినట్లు ఉంటాయని ప్రతి నాయకులు, కార్యకర్త సంబరాలు జరుపుకున్నారు. ప్రకాశం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కైపు వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రమైన దర్శి నందు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు బాణసంచా పేలుస్తూ సంతోషాలు అంబరాలంటే విధంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కైపు వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ వైయస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడంతో దర్శి నియోజకవర్గంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వెంకటేశ్వర్లు, సుదర్శన్ రెడ్డి, ప్రతాపరెడ్డి ,వెల్లన్ ,జకరయ్య, జనార్ధన్, శ్రీనివాసరెడ్డి, శ్రీరాముల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమ్మె కొనసాగింపు

విశాలాంధ్ర-పర్చూరు: అంగన్‌వాడీలు డిమాండ్ల సాధన కొరకు గత 24 రోజుల నుండి ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సమ్మె కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గురువారం నినాదాలు చేశారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించాలని, జీతాలు పెంచాలని, గ్రాట్యూటీ మంజూరు చేయాలని అంగన్‌వాడీ యూనియన్ ప్రతినిధులు తెలిపారు.

చంద్రబాబునాయుడు సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి మరియు మాజీ శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమర శంఖారావం సభను జయప్రదం చేయాలని టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ముప్ప రంగ సాయి యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా రంగ సాయి యాదవ్ మాట్లాడుతూ కనిగిరి పట్టణంలోని నేడు కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని సివిఎస్ పురం రోడ్డు వద్ద ఉన్న టిట్కో గృహాల వద్ద జరిగే భారీ బహిరంగ సభకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వేలాది సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని ముప్ప రంగసాయి యాదవ్ కోరారు.

హనిమిరెడ్డి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-అద్దంకి : సంతమా గులూరు మండలం కొప్పరం గ్రామానికి చెందిన షేక్ కరీముల్లా,కుందుర్తి గ్రామానికి చెందిన షేక్ సుభాని ఇరువురు గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతుండటంతో వారిని గురువారం నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి హనిమిరెడ్డి పరామర్శించి వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సాయం అందజేశారు.

జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా ప్రత్యేక శిబిరాన్ని గురువారం కోవిలంపాడు గ్రామ సచివాలయం లో కళాశాల డీన్ డాక్టర్ పి. వీరన్న గౌడ్ సర్పంచ్ షేక్ బుజ్జి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్న గౌడ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఏడు రోజుల పాటు జరుగుతుందని తెలిపారు. సర్పంచ్ బుజ్జి మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతులకు విద్యార్థులు తయారుచేసిన తెగుళ్ల నివారణకు ఎరువులు పంపిణీ చేసారు. ఎన్ ఎస్ ఎస్ ఇంచార్జి అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జనార్ధన్, కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్నగౌడ్, సర్పంచ్ షేక్ ఖాదర్ బి బుజ్జి, ఉప సర్పంచ్ టి బాబురావు, గోను చంద్రశేఖర్‌రెడ్డి, భూమిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి, గోను రాజశేఖర్‌రెడ్డి, రుసుం నాగూర్,కొట్టే శ్రీను,గ్రామ రైతులు, గ్రామస్తులు , మహిళలు, విద్యార్థిని విద్యార్థులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నవశకం సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ముండ్లమూరు : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవ శకం నాంది బహిరంగ సభను జయప్రదం చేయాలని మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాస రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకాశం జిల్లా కనిగిరిలో జరిగే భారీ బహిరంగ సభకు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవ శకం నాంది మేధావులు, టిడిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొని సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. అందులో భాగంగా దర్శి నియోజకవర్గ టిడిపి నాయకులు హర్షిని విద్యా సంస్థల అధినేత గోరంట్ల రవికుమార్ సారధ్యంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఉమామహేశ్వరపురం, భీమవరం, బొప్పుడు వారి పాలెం, పోలవరం ,శంకరాపురం, నూజలపల్లి, తూర్పు కంభం పాడు, ముండ్లమూరు, వేంపాడు, పసుపుగల్లు, పుల్లగల్లు, పులిపాడు, బసవపురం ,కెల్లంపల్లి, ఈదర, వేముల, సింగనపాలెం, గ్రామాల నుండి వెళ్లేందుకు భారీ వాహనాలు ఏర్పాటు చేశారు.

సావిత్రిబాయి పూలేకి ఘన నివాళులు

విశాలాంధ్ర-దర్శి : కస్తూర్బా గాంధీ విద్యాలయంలో భారతదేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి 193వ జయంతి సభ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు వెంకటేశ్వర్ అధ్యక్షతన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సబ్ జైలర్ వెంకటరమణ మాట్లాడుతూ భారతదేశంలో మహిళలకు నిరక్షరాస్యతను పారదోలి తన భర్తసహాయంతో విద్య నేర్పిన ఏకైక మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువులతల్లి సావిత్రిబాయి పూలే అని ఆయన కొనియాడారు. ఆమె 1831 సంవత్సరం కాలంలో మహారాష్ట్ర సతారాలో జన్మించిందని ఆయన గుర్తు చేశారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గ అధ్యక్షులు జి ప్రేమ్ కుమార్, డిబిఆర్సి దర్శి నియోజకవర్గ కన్వీనర్ కే నాగమణి, ప్రకృతి వైద్య నిపుణులు వైవి రెడ్డి, అనంతరం కస్తూర్బా గాంధీ ప్రిన్సిపాల్‌కి మహిళ హిందూ ఉపాధ్యాయురాలు ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

అక్రమ మద్యం బాటిళ్లు స్వాధీనం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని నాగంపల్లి గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని ఆ వ్యక్తి వద్దనున్న 28 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బ్రహ్మనాయుడు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయించిన బెల్ట్ షాపులు నిర్వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

కస్టమర్స్ మన్ననలు పొందాలి

విశాలాంధ్ర-పొమూరు : పలు ప్రాంతాల నుంచి పనుల మీద పట్టణానికి వచ్చి విశ్రాంతి పొందే వారికి అనుకూలంగా మంచి సర్వీస్ ఇస్తూ వ్యాపారభివృద్ధి చెందాలని వైసీపీ మండల యువజన అధ్యక్షులు పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్ అన్నారు. గురువారం పట్టణ బైపాస్ రోడ్డు ఉత్తరం వైపున జాతీయ హరహదారి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన సుజాత రెసిడెన్సీని సాయికిరణ్ ప్రారంభించారు. పట్టణంలో నేషనల్ హైవే దగ్గర సుజాత రెసిడెన్సి లాడ్జిని ప్రారంభించిన పొమూరు ఉప సర్పంచ్, మండల వైసీపీ యువజన విభాగ అధ్యక్షులు యాదల వెంకట సాయి కిరణ్ ప్రారంభోత్సవం చేశారు. పట్టణ జగదాభి సునీల్, పిడుగు శ్రీనివాసులు, షేక్ జిలాని, షేక్ నాయబ్ రసూల్, యాట రాఘవేంద్ర, శ్రీరామ్ శ్రీను పాల్గొన్నారు.

దర్గా పనులను పరిశీలించిన హనిమిరెడ్డి

విశాలాంధ్ర-అద్దంకి: సంతమాగులూరు మండలం కొమ్మాలపాడు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దర్గా పనులను గురువారం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త పానెం హనిమిరెడ్డి పరిశీలించారు. గ్రామ సర్పంచ్,వివిధ హోదాలలో ఉన్న వైసీపీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

వెంకాయమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-అద్దంకి : సంతమాగులూరు మండలం కుందుర్తి గ్రామానికి చెందిన గుంటూరు వెంకాయమ్మ గురువారం మృతిచెందగా వెంకాయమ్మ భౌతికకాయానికి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి పానెం హనిమిరెడ్డి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు.

నూతన వధువును ఆశీర్వదించిన వేమూరి

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని పిల్లివారిపల్లి గ్రామంలో పిల్లి అంజిరెడ్డి కుమార్తె వివాహ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు వేమూరి రామయ్య మండల నాయకులతో కలిసి పాల్గొని నవవధువు అనూషరెడ్డిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వేమూరి రామయ్య వెంట మండల టీడీపీ నాయకులు బోయపాటి సుబ్బారావు కడప ఓబుల్ రెడ్డి కోమటిగుంట్ల వీరయ్య ఉండేల పిచ్చిరెడ్డి మూలె సత్తిరెడ్డి ముప్పవరపు మాచర్ల గుంటగాని జోసెఫ్ కనపర్తి శ్యాంసన్ మూలె మహేందర్ రెడ్డి వీరపనేని నాని బాబు తదితరులు ఉన్నారు.

మార్కెట్ యార్డు వైస్‌చైర్మన్‌గా ముసలారెడ్డి

విశాలాంధ్ర-అద్దంకి; సంతమాగులూరు మార్కెట్ యార్డు వైస్‌చైర్మన్‌గా ఇప్పల ముసలారెడ్డి గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి పానెం హనిమిరెడ్డి సమక్షంలో ముసలారెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ముసలారెడ్డిని హనిమిరెడ్డి అభినందించారు.

కార్మికులకు బకాయి జీతాలు వెంటనే చెల్లించాలి

సీపీఐ నాయకులు గుజ్జల బాలిరెడ్డి

విశాలాంధ్ర-పీసీపల్లి : కార్మికులకు పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని సిపిఐ పార్టీ నాయకులు గుజ్జల బాలిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం కాల్ మిత్ర వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కే శ్రీనివాసులు రెడ్డికి వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేసి కార్మికుల సమస్యలను తెలియజేశారు. బాలిరెడ్డి మాట్లాడుతూ కార్మికులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని అన్నారు. గత కొన్ని నెలల నుండి కార్మికులకు జీతాలు అందక పోవడంతో వారు వడ్డీలకు డబ్బులు తెచ్చుకొని జీవనం సాగించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలను ఎన్నిసార్లు అధికారులకు తెలియజేసినా అధికారులు స్పందించకపోవడం దారుణ మని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అను బంధ సంస్థ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సుజాత రెసిడెన్సిని ప్రారంభించిన పువ్వాడి, బొల్లా

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలోని 565 జాతీయ రహదారి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన సుజాత రెసిడెన్సిని గురువారం మండల టిడిపి అధ్యక్షులు వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ తెలుగు యువత నాయకులు బొల్లా నరసింహారావు చౌదరిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్టమర్స్ పాదాభిమానాలతో వ్యాపార అభివృద్ధిని పెంచు కోవాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, మాజీ ఎంపీటీసీ ఇర్రి కోటిరెడ్డి, దోల శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు బహిరంగ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కనిగిరి : రా ..కదలిరా.. బహిరంగ సభను జయ ప్రదం చేయాలని ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మినేని వెంకట రెడ్డి గురువారం అన్నారు . కనిగిరి పట్టణంలోని కొత్తూరు వెలుగొండ సాధన ప్రాంగణంలో జరిగే భారీ బహిరంగ సభకు తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని ఎన్నికల సమర శంఖం పూరిస్తారని రాబోయే సార్వత్రిక ఎన్నికలకు ప్రజలందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇచ్చి ఉగ్ర నరసింహారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించడంతో పాటు నారా చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా గెలిపించి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని పిలుపు నిచ్చారు. కావున టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభి మానులు, వేలాది సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు.

జయహో బీసీలో చీరాల నాయకులు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో నిర్వహించిన జయహో బీసీ వర్క్ షాప్‌లో తెదెపా ఇంఛార్జి ఎం.ఎం కొండయ్య ఆధ్వర్యంలో నాయకులు పాల్గొన్నారు. కౌతరపు జనార్ధన్ రావు, నాసిక వీరభద్రయ్య, తేల్‌ప్రోలు నాగేశ్వరరావు,కోటి మోహన్, అంగిరేకుల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రా..కదలిరా..బహిరంగసభకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర-కనిగిరి : తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం కనిగిరిలో జరిగే రా కదలిరా బహిరంగ సభ నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు భారీ స్థాయిలో ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఏర్పాట్ల నిర్వహణలో కీలకపాత్ర వహిస్తూ ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలిస్తూ నాయకులకు, కార్యకర్తలకు పలు సూచనలు చేస్తున్నారు. ఈ మహాసభ రానున్న సార్వత్రిక ఎన్నికల సమర శంఖారావం కానుంది. కనిగిరి పట్టణానికి దగ్గరలో చాకిరాల వద్ద 35 ఎకరాల విశాలవంతమైన స్థలంలో బహిరంగ సభ ఏర్పాట్లను సిద్ధం చేశారు. ఈ సభ ప్రాంగణానికి వెలుగొండ సాధన ప్రాంగణంగా నామకరణం చేశారు. శుక్రవారం జరిగే బహిరంగ సభకు సుమారు రెండు లక్షల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఎన్టీఆర్ అభిమానులకు, జన సైనికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉగ్ర చొరవ చూపుతున్నారు. బహిరంగ సభకు హాజరైన ప్రజలు నాయకులు కార్యకర్తలు కూర్చోవడానికి కుర్చీలు భోజన ఏర్పాట్లు చేస్తున్నారు. బహిరంగ సభకు పాల్గొనేందుకు జిల్లా నలుమూలల నుంచి రెండు లక్షల పైగా హాజరు కానున్నారు. కనిగిరి పట్టణ ప్రధాన రహదారుల వెంబడి చంద్రబాబు నాయుడు, లోకేష్, ఉగ్ర సింహారెడ్డి, ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకుల భారీ ఫ్లెక్సీలు, కటౌట్లను ఏర్పాటు చేశారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-దర్శి : రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ కార్మికులు సమ్మెబాట పట్టారు. ఈ క్రమంలో దర్శిలోని మున్సిపల్ కార్మికులందరూ గురువారం నుంచి విధులు బహిష్క రించి సమ్మెలో పాల్గొన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఇత్తడి ప్రభాకర్, ఇర్మియాలు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నెలరోజులు ముందు గానే ప్రభుత్వానికి వినతిపత్రం అందజేసిన ఈ ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేదని వారు తెలిపారు. ప్రధానంగా ఈ సమ్మె యొక్క డిమాండ్స్ మున్సిపల్ రంగంలో ఔట్సోర్సింగ్‌లో పనిచేయుచున్న పారిశుద్ధ్య ఇంజనీరింగ్ విభాగాలలో కార్మికులను కార్మికులను, డ్రైవర్లను స్వీపర్లను పర్మినెంట్ చేయాలని అవుట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు మద్దతు తెలిపిన వారిలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోట శెట్టి హనుమంతరావు, జూపల్లి కోటేశ్వరరావు, సిఐటియు నాయకులు తాండవ రంగారావుఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల సంఘం అధ్యక్షులు ఇత్తడి మూడవ పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి ఇర్మియా, సలహాదారులు ఇత్తడి ప్రభాకర్ దావీదు పెద్ద పుల్లయ్య పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

మున్సిపల్ వర్కర్లకు అండగా ఉంటాం

- మున్సిపల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో జగన్ ప్రభుత్వం విఫలం
- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు హామీ

విశాలాంధ్ర-ఒంగోలు : మున్సిపల్ కార్మికుల ఉద్యమాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు హామీ ఇచ్చారు. ఒంగోలులోని మునిసిపల్ కార్యాలయంలో గత 11 రోజులుగా మునిసిపల్ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మెకు దామచర్ల మద్దతు పలికారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు, ఉపాధ్యాయ సంఘాలు, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు, మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేస్తుంటే ముఖ్యమంత్రి జగన్ కు ఏమీ పట్టలేదని, తాడేపల్లి ప్యాలెస్కే పరిమితమయ్యారని ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ పాలల్లో రెండుసార్లు మున్సిపల్ కార్మికుల జీతాలు పెంచామని గుర్తు చేశారు. పెరిగిన నిత్యవసర వస్తువులు ధరలకు అనుగుణంగా, విద్యుత్ బిల్లులు కనుగుణంగా, కార్మికుల పిల్లల విద్యకు అనుగుణంగా కార్మికుల జీతాలు రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం అనంతరం మున్సిపల్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పొర్లు దండాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్పోరేటర్లు, సిఐటియూ నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు షెడ్యూలు ఇలా..

విశాలాంధ్ర-కనిగిరి : శుక్రవారం మధ్యాహ్నం 2.45 నిమిషాలకు గుంటూరు జిల్లాలోని తాడేపల్లి నుంచి 3.45 నిమిషాలకు కనిగిరి కొత్తూరుకు హెలికాప్టర్ ద్వారా చేరుకుంటారు. రాష్ట్ర జిల్లా తెలుగుదేశం పార్టీ నేతలు చంద్రబాబు నాయుడికి స్వాగతం పలుకుతారు. సాయం కాలం 4 గంటలకు వెలుగొండ ప్రాజెక్ట్ సాధన ప్రాంగణం లోని బహిరంగ సభ పాల్గొని ప్రసంగిస్తారు. సాయంత్రం 6 గంటలకు కనిగిరి కొత్తూరు నుండి రోడ్డు మార్గం ద్వారా తెలుగుదేశం కార్యాలయానికి చేరుకుంటారు. శనివారం ఉదయం 10 గంటలకు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉండి హెలికాప్టర్ ద్వారా బేగంపేట్ ఎయిర్పోర్ట్‌కు చేరుకుంటారు.

చంద్రబాబు బహిరంగ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరిలో జరిగే రా.. కదలిరా.. మహా శంఖారావ మహాసభను జయప్రదం చేయాలని కొత్తూరు తెలుగుదేశం పార్టీ నాయకులు అచ్చాల రవి, తమ్మినేని సురేంద్రారెడ్డి, ఉండేలా శ్రీనివాసరెడ్డి, రెక్కల రమేష్ గురువారం పిలుపునిచ్చారు. కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు ఉద్యోగులు, కార్మికులు, రైతులు మోసపోయారని ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు జరగక పేదలు ఇబ్బందులు పడ్డారన్నారు. కావున ప్రజలు కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొని మహాసభను జయప్రదం చేయాలన్నారు.

సభకు భారీగా తరలిరావాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కనిగిరికి శుక్రవారం విచ్చేయు చున్నందున ప్రజలు భారీగా తరలిరావాలని టిడిపి మాజీ మండల అధ్యక్షులు శ్యామల కాశిరెడ్డి కోరారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై ప్రజలు, ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమవుతుందని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

జయప్రదం చేయండి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : తెలుగుదేశం సమర శంఖారావం సభను జయప్రదం చేయాలని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి తెలిపారు. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కనిగిరి పట్టణంలోని నేడు కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని సిపిఎం పురం రోడ్డు వద్ద ఉన్న టిట్కో గృహాల వద్ద జరిగే భారీ బహిరంగ సభకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కనిగిరి విచ్చేయుచున్న సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వేలాది సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని సానికొమ్ము తిరుపతిరెడ్డి కోరారు.

నూతన పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మున్సిపల్ పరిధిలో 18 వ వార్డులో నూతనంగా మంజూరైన పెన్షన్లను కనిగిరి మున్సిపల్ వైస్ ఛైర్మన్ పులి శాంతి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ బసిరెడ్డి పిచ్చిరెడ్డి, గృహసారధులు చెంచులు, ఖాదర్ బాషా మరియు సచి వాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు బహిరంగ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : తెలుగుదేశం పార్టీ కనిగిరి ఇన్‌ఛార్జి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమర శంఖారావం రా.. కదలి రా... సభను జయప్రదం చేయాలని ఒంగోలు పార్లమెంట్ పార్టీ యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్‌బాషా కోరారు. గురువారం రజ్జబ్‌బాషా మాట్లాడుతూ కనిగిరి మునిసిపాలిటీ పరిధిలోని సీఎస్‌పురం రోడ్డులో జరిగే బహిరంగ సభకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేస్తున్న సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జనసేన నాయకులు సానుభూతి పరులు వేలాదిగా తరలివచ్చి సభను జయప్రదం చేయాలని రజ్జబ్ బాషా కోరారు.

24వ రోజు అంగన్‌వాడీల సమ్మె

విశాలాంధ్ర-దర్శి : దరిశి అంగన్ వాడీ ప్రాజెక్టు ఐసిడీఎస్ ఆఫీసు వద్ద 24వ రోజు నిరవధిక సమ్మె శిబిరం వద్ద ధర్నా నిర్వహించి, బొద్దురాయి సెంటర్‌లో కలెక్టర్ అంగన్ వాడీలను బెదిరిస్తూ ఇచ్చిన లేఖని దగ్ధం చేయడం జరిగింది. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి అజిత, తిరపతమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని సమ్మె 24 రోజుల నుంచి పోరాటలు చేస్తుంటే జిల్లా కలెక్టర్ ఇచ్చిన లేఖలో జనవరి 5వ తేదీలోగా విధులలో చేరాలని లేకపోతే ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేస్తామని బెదిరింపులకు జిల్లా మొత్తం అధికారులు దిగడం పట్ల ప్రభుత్వానికి వేతిరేకత తెలియజేస్తున్నామని, ఆ కాఫీలను తగులబెడుతున్నామని అన్నారు. సిఐటియు కార్యదర్శి తాండవ రంగారావు, రైతు సంఘం నాయకులు సందు వెంకటేశ్వరరావు, ఉప్పు మోహనరావు, అంగన్ వాడీ ప్రాజెక్టు నాయకులు నాగజ్యోతి, బాలమ్మ, ప్రశాంతి, వెంకట రమణ, నాగమణి, వాణి, సుజాత, సుబ్బమ్మ పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా చెక్కు అందజేత

విశాలాంధ్ర-అద్దంకి : పట్టణంలోని కాకానిపాలెంకు చెందిన జాగర్లమూడి సురేంద్రబాబు అనారోగ్యంతో మరణించగా అతని కుటుంబానికి మంజూరు అయిన వైయస్సార్ భీమా లక్ష రూపాయల చెక్కును గురువారం సురేంద్రబాబు భార్యకు పురపాలక సంఘం వైస్‌చైర్పర్సన్ కన్నెబోయిన అనంతలక్ష్మీ అందజేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు బాలవీరయ్య పాల్గొన్నారు.

వైసీపీ బలోపేతానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-అద్దంకి : అద్దంకి పట్టణంలో వైసీపీ బలోపేతానికి పార్టీ శ్రేణులందరూ కలసికట్టుగా కృషి చేయాలని నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త పానెం హనిమిరెడ్డి కట్టకిందపాలెం వాసులకు సూచించారు. గురువారం స్థానిక వైసీపీ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త లక్కెనబోయిన రవి ఆధ్వర్యంలో పట్టణంలోని 18వ వార్డు కట్టకిందపాలెంకు చెందిన వైసీపీ కార్యకర్తలు హనిమిరెడ్డిని కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ గుంజి కోటేశ్వరరావు,వైసీపీ నాయకులు కన్నెబోయిన బాలవీరయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో తిరుగుబాటు

- పార్టీ మారుతున్న ప్రజాప్రతినిధులు, వైసీపీ నేతలు
- స్థానిక నాయకత్వంపై దుమ్మెత్తిపోస్తున్న వైనం
- ఇప్పటికే మూడు నియోజకవర్గాల్లో ఇన్‌చార్జిల మార్పు
- మరో ముగ్గురులో టెన్షన్
- అయోమయంలో పార్టీ క్యాడర్

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : జిల్లా వ్యాప్తంగా వైసీపీలో తిరుగుబాటు మొదలైంది. జిల్లా వ్యాప్తంగా నేతల తీరుపై అసమ్మతి వెళ్లగక్కటంతో పార్టీ నేతలు బెంబేలెత్తుతున్నారు. వైసీపీ స్థానిక నాయకత్వం విధానాలు నచ్చక జడ్పీటీసీ స్థాయి నుంచి వార్డు మెంబర్ల వరకు టీడీపీలోకి వరస కడుతున్నారు. మరోవైపు వైసీపీ నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు, స్థానిక సంస్థల్లో పోటీ చేసినవారు, పార్టీలో వివిధ హోదాల్లో ఉన్న వారు సైతం టీడీపీ కండువా కప్పుకోవటం వైసీపీ వర్గాల్లో కలవరం మొదలైంది. వైసీపీకి ప్రధాన ఓటర్లుగా ఉన్నా ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలు పార్టీ మారటం చర్చనీయాంశమైంది. మరోవైపు సీఎం జగన్మోహన్‌రెడ్డి స్వంత సామాజికవర్గమైన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు టీడీపీలోకి వెళ్లటం వైసీపీ నియోజవర్గ నేతల తీరుపై ఉన్న అసంతృప్తి బహిర్గతమవుతుంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆరు నియోజకవర్గాల్లో వైసీపీలో తిరుగుబాటు తారాస్థాయికి చేరుకుంది.

- బాపట్ల జిల్లాలో అద్దంకి ,పర్చూరు, చీరాల, బాపట్ల, రేపల్లె, వేమూరు నియోజకవర్గాలు ఉన్నాయి. వీటిలో ఇటీవల సీఎం జగన్మోహన్‌రెడ్డి వేమూరుకు వరికూటి అశోక్‌బాబు,రేపల్లెకు ఈవూరు గణేశ్, అద్దంకికి పానెం హనిమిరెడ్డిలను నియోజకవర్గ ఇంచార్జీలుగా నియమించారు. రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖమంత్రిగా ఉన్న మేరుగ నాగార్జునను వేమూరు నుంచి బాపట్ల పార్లమెంట్ పరిధిలో ఉన్న సంతనూతలపాడుకు ఇంచార్జీగా నియమించారు. రేపల్లెలో సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితుడుగా చెప్పుకునే రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణరావును తప్పించి మాజీమంత్రి తనయుడు డాక్టర్ ఈవూరు గణేశ్‌ను నియమించటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మోపిదేవి వర్గం గణేశ్‌కు సహకరించటం లేదు మోపిదేవికి అడ్డు ఎవరూ అంటూ ఆయన వర్గం నియోజకవర్గంలో హంగామా చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల నేపధ్యంలో తమ భవిత్యం ఏంటీ అంటూ కొంతమంది మౌనంగా ఉండగా మరికొంతమంది పార్టీ మారుతున్న పరిస్థితులు ఏర్పడ్డాయి. నియోజకవర్గంలోని నిజాంపట్నం మండల జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య వైసీపీని వీడి టీడీపీలో చేరారు. మరో వారంలో మరో కొంతమంది భారీ స్థాయిలో టీడీపీలో చేరనున్నారు. శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి ఇంచార్జీగా ఉన్న బాచిన కృష్ణచైతన్యను తొలగించి అదేస్థానంలో పానెం హనిమిరెడ్డిని నియమించారు. దీంతో చైతన్య, హనిమిరెడ్డిలు రెండు వర్గాలుగా నియోజకవర్గంలో కార్యక్రమాలు చేస్తున్నారు. చీరాలలో టీడీపీలో గెలిచి వైసీపీకి వెళ్లిన కరణం బలరాంకు వైసీపీ అదిష్టానం టికెట్ నిరాకరించినట్లు తెలిసింది. ఇటీవల సీఎం జగన్ టీడీపీ నుంచి వచ్చిన వారికి టికెట్ లేదని చెప్పటం కరణం వర్గాల్లో కలవరపాటు ప్రారంభమైంది. పర్చూరులో ఇంచార్జీగా ఉన్న మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ స్థానంలో టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును ధీటుగా ఎదుర్కోనేందుకు కమ్మ సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని రంగంలోకి దించేందుకు అదిష్టానం కసరత్తు చేస్తుందనే చర్చ జరుగుతుంది. జిల్లా కేంద్రమైన బాపట్లలో రెండుసార్లు సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న కోన రఘుపతికే సామాజిక వర్గాల నేపధ్యంలో మరోసారి సీఎం జగన్ సీటు కేటాయించే అవకాశం ఉంది. అయితే పిట్టలవానిపాలెం జడ్పీటీసీ గోవతోటి సురేఖ, రెడ్డి సామాజికవర్గానికి చెందిన పలువురు నేతలు స్థానిక ఎమ్మెల్యే కోన రఘుపతికి సీటు కేటాయించోద్దు అంటూ మీడియా సమావేశం పెట్టి తీవ్రస్థాయిలో దుమ్మెత్తిపోశారు. మరోవైపు కర్లపాలెం జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, పలువురు రెడ్డి నాయకులు, మైనార్టీ నాయకులు టీడీపీ అధినేత నారాచంద్రబాబు నాయుడు సమక్షంలో మంగళవారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఇదిలా ఉండగా కర్లపాలెం ఎంపీపీ యారం వనజ తనను ఎమ్మెల్యే కోన రఘుపతి గౌరవించటం లేదని తీవ్రస్థాయిలో అసంతృప్తి వ్యక్తం చేసి రెండేళ్లగా మీడియాలో నిలుస్తున్నారు. సజ్జల రామకృష్ణరెడ్డి వద్ద పంచాయితీ జరిగినా స్థానిక నాయకులు అవమానాలు ఏ మాత్రం తగ్గలేదని ఆమె మౌనంగా ఉండిపోయారు. ఈ నేపధ్యంలో ఎంపీపీ యారం వనజ స్టాండ్ ఏంటీ అనేది ఈ నియోజకవర్గంలో చర్చ జరుగుతుంది. మరోవైపు నల్లమోతువారిపాలెం ఎంపీటీసీ తాంత్ర సాంబశివరావు ఎమ్మెల్యే కోన రఘుపతిపై పలు విమర్శలు చేసి దూరంగా ఉన్నారు. ఇంకోవైపు వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకుడు ముప్పిరి రాజశేఖర్ సైతం కోనాపై బాహాటంగా అంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండా మాజీమంత్రి గాదె వెంకటరెడ్డి ఆయన తనయుడు మధుసూదన్‌రెడ్డి, కళ్లం హరినాధరెడ్డి, మోదుగుల బసవపున్నారెడ్డిలు కోనాకు వ్యతిరేఖంగా ఎవరీ కుంపటి వాళ్లు ఏర్పాటు చేసుకున్నారు. ఇటువంటి పరిస్థితుల నేపధ్యంలో బాపట్ల సీటు ఎవరికి ఇవ్వాలనే విషయంలో పార్టీ అధినాయకత్వం తీవ్రంగా కసరత్తు చేస్తుంది.

- గత ఎన్నికల్లో 6 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బాపట్ల, వేమూరులో మాత్రమే వైసీపీ గెలుపొందింది. వైసీపీ నాలుగున్నరేళ్ల పాలనలో స్థానిక నాయకత్వంపై ప్రజలు, నేతలు తీవ్రస్థాయిలో అసంతృప్తి వెళ్లగక్కడం జిల్లాల్లో వైసీపీకి గడ్డుకాలమే అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సీఎం జగన్ సంక్షేమ పథకాలే గెలిపిస్తాయనే ధీమా వైసీపీ క్యాడర్‌లో ఉండగా వైసీపీ నేతల అరాచకాలు, అక్రమాలు, అన్యాయాలే టీడీపీని గెలిపించి జిల్లాలో క్లీన్‌స్వీప్ చేయనున్నామనే ధీమాలో టీడీపీ నాయకత్వం ఉంది. రానున్న రోజుల్లో ఓటర్ నాడి ఏ విధంగా ఉంటుందో అని ఇరుపార్టీల నేతలు లోలోపల అంతర్మధనం చెందుతున్నారు.

విశాలాంధ్ర దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన దామచర్ల జనార్దన్

విశాలాంధ్ర-పొదిలి : విశాలాంధ్ర దినపత్రిక కేలండర్‌ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్‌లు కలసి గురువారం విశ్వనాథ పురంలో కేలండర్‌లను ఆవిష్కరించడం జరిగింది. దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ విశాలాంధ్ర దినపత్రిక 71 వసంతాలు పూర్తి చేసు కున్నప్పటికీ, నేటికీ రాజీలేని వార్తలు ప్రచురిస్తూ, కేలండర్లను కూడా క్వాలిటీతో రంగులహరివిల్లులతో రూపుదిద్దితూ ప్రచురించడం ఎంతో ఆనందంగా వుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం భాష, జిల్లా ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ రసూల్, పార్లమెంటరీ ముస్లిం మైనారిటీ అధికార ప్రతినిధి షేక్ యాసిన్ , జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వరరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ముల్లా కుద్దూస్, పొదిలి మండలం తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, కాటూరి శ్రీను మాజీ జెడ్పిటిసి కాటూరి పెదబాబు, శ్రీ నిర్మామహేశ్వర స్వామి మాజీ చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు మాజీ ఎంపిటిసి ఇమాంసాహెబ్ మాజీ ఎంపిపి చైర్మన్ రామలింగయ్య గౌస్ బాషా ఏరు బాటి వెంకట లక్ష్మీనారాయణ చౌదరి, మోరబోయిన బాబురావు పెరిక సుకుదేవ్ పాల్గొన్నారు.

'ఉగ్ర' ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-కనిగిరి : మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో గురువారం సిఎస్‌పురం మండలం అరివేముల గ్రామానికి చెందిన 20 కుటుంబాలు తెదేపాలో చేరాయి. సిఎస్‌పురం మండల అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు బి వెంకటేశ్వర్‌రెడ్డి, చౌదే తిరుపతిరెడ్డి, కె వెలుగొండయ్య, రసూం ఆలీ ఆధ్వర్యంలో అమరావతి మైదానంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పి ఉగ్ర పార్టీలోకి ఆహ్వానించారు. ఉగ్ర మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.

ఎస్సీ, ఎస్టీల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించాలి

- డైరెక్టర్ మస్తానయ్య, డీఈఓ సుబ్బారావులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయించండి
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సుజన్ మాదిగ డిమాండ్
-సానుకూలంగా స్పందించిన ఎస్పీ మల్లిక గర్గ్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఎస్సీ ఎస్టీ ప్రజల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము సుజన్ మాదిగ జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్‌ను డిమాండ్ చేశారు. గురువారం సుజన్ మాదిగ జిల్లా ఎస్పీ మల్లికా గార్గ్‌తో ఎస్పీ కార్యాలయంలో మాట్లాడారు. కొంతకాలంగా సోమవారాల్లో జరిగే గ్రీవెన్స్ సమావేశాలు వాయిదా పడ్డాయని సుజన్ మాదిగ ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ఎస్సీ ఎస్టీలపై జరిగే అత్యాచారాల్లో రాష్ట్రంలోనే ప్రకాశం జిల్లా రెండో స్థానంలో ఉందన్నారు. గతంలో భౌతిక దాడులు మాత్రమే ఉండేవని, ఇప్పుడు ఆర్థిక దోపిడీతో పాటు, రాజ్యాంగ హక్కుల్ని కూడా కాల రాస్తున్నారని సుజన్ తెలిపారు. అధికారులు కూడా ఎస్సీ ఎస్టీల పట్ల వివక్ష చూపుతున్నారని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని సుజన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీల సమస్యలు దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్నాయన్నారు.

దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ నాయకులు చప్పిడి వెంగళరావు మాట్లాడుతూ, ప్రకాశం జిల్లా డీఈఓ సుబ్బారావు ఇటీవల జరిగిన ఎయిడెడ్ టీచర్ పోస్టుల భర్తీలో ఎస్సీ మహిళలకు రావాల్సిన సుమారు 50 పోస్టులు రాకుండా, తప్పుడు రోస్టర్ పాయింట్లతో ఆదేశాలు జారీ చేసి ఎస్సీలకు నష్టం చేశారన్నారు. డీఈఓ సుబ్బారావు, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వివిన్ మస్తానయ్య తదితరులపై ఒంగోలు టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా, కేసు నమోదు చేయలేదన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన రీ సర్వేతో ఎస్సీ ఎస్టీలకు రెవిన్యూ అధికారులు అన్యాయం చేశారన్నారు.

డిఇఓపై విచారణ జరిపించి 10వ తేదీ తరువాత గ్రీవెన్స్ ఏర్పాటు చేస్తా :-

ఈ నెల 10 తరువాత ఎస్సీ ఎస్టీల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేసేందుకు జిల్లా ఎస్పీ మల్లికా గార్గ్ అంగీకరించారు. దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు చప్పిడి వెంగళరావు, మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య డీఈఓ సుబ్బారావుపై చేసిన ఫిర్యాదు మేరకు, ఒంగోలు డిఎస్పీ ద్వారా విచారణ జరిపిస్తానన్నారు. డిఈఓ సుబ్బారావుపై ఫిర్యాదు దారులు చూపుతున్న డాక్యుమెంట్ ఎవిడెన్స్‌ను, నిర్ధారించుకుని ఎఫ్ఐఆర్ చేయిస్తామని, చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లా ఎస్పీ మల్లికా గార్గ్ తో మాట్లాడిన వారిలో, దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ నాయకులు చప్పిడి వెంగళరావు, వివిధ సంఘాల నాయకులు గర్నెపూడి యోహాన్, దండెల కృష్ణ, ఐజాక్, శేఖర్, అభిషేక్ లు ఉన్నారు.

పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి చంద్రబాబు హామీపై హర్షం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : రాష్ట్రంలో నిర్వీర్యం అవుతున్న పంచాయితీరాజ్ వ్యవస్థను రాబోయే కాలంలో బలోపేతానికిచంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీకి సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి.వీరభద్రాచారి కృతజ్ఞతలతో పాటు హర్షం వ్యక్తం చేశారు. గురువారం సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో తాడేపల్లి లోజరిగిన సదస్సులో చంద్రబాబు నాయుడు స్థానిక సంస్థలు బలోపేతానికి 73,74 రాజ్యాంగ సవరణలు యధాతధంగా అమలు,ఆర్ధికసంఘం నిధులు నేరుగా పంచాయితీలకు,అభివృద్ధి కార్యక్రమాల అమలు పంచాయితీలకు,గౌరవ వేతనం పెంపు తదితర అనేక అంశాలపై ఇచ్చిన హామీలను తక్షణమే మ్యానిఫెస్టోలో పొందుపరచాలని వీర భద్రా చారి కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం ప్రతినిధులు రమేష్, సుధాకర్,మూర్తి, ప్రభుదాస్ పాల్గొన్నారు.

చనిపోయిన గొర్రెలను విక్రయించటం మోసం

విశాలాంధ్ర – మార్టూరు : చనిపోయిన గొర్రెను తీసుకువచ్చి మాంసంగా విక్రయించేందుకు సిద్ధం చేస్తున్న సంఘటన మార్టూరులోని పెద్ద ఖానా వద్ద గురువారం ఉదయం చోటుచేసుకుంది.స్థానిక ముస్లిం సోదరులు ఆగ్రహించి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని మృతి చెందిన జంతువుల మాంసం ఎలా అమ్ముతారని వెలగ శీను పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసి అతనిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.మృతి చెందిన వద్ద గురువారం ఉదయం చోటుచేసుకుంది.స్థానిక ముస్లిం సోదరులు ఆగ్రహించి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని మృతి చెందిన జంతువుల మాంసం తినడం వలన ప్రజలు అనారోగ్యానికి గురై ప్రాణాలకే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.సంబంధిత అధికారులు తక్షణమే మార్టూరులో శోధాలు నిర్వహించి ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్ద షేక్ జహంగీర్ భాష,సనావుల్లా,కొండా మస్తాన్,ఐనప కొట్టు బుజె, స్థానికులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ఎంపీపీ గంగాసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి

విశాలాంధ్ర-పామూరు : సమావేశంలో చర్చించిన సమస్యల పరిష్కారమునకు కృషి చేస్తానని ఎంపీపీ గంగాసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి అన్నారు. గురువారం మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీడీవో వి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. విద్యుత్ సమస్యలపై సభ్యులు ధ్వజమెత్తారు. సచివాలయాలలోని ఎనర్జీ అసిస్టెంట్లు తమకు సహకరించడం లేదని సభ్యులు ఆరోపించారు. ఈ విషయంపై స్పందించిన ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా పరిషత్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమునకు కృషి చేస్తామన్నారు. నెల్లూరు రోడ్డులోని మయూరి లాడ్జి వద్ద నుండి జాతీయ రహదారి వరకు సింగల్ రోడ్డు వలన వాహన చోదకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాహనాల రాకపోకల సమయంలో మార్జిన్ సరిగా లేనందున ప్రమాదాలు సంభవిస్తున్నాయని, డబల్ రోడ్డుగా మార్చుకు ఆర్ అండ్ బి అధికారులు చర్యలు చేపట్టాలని పట్టణ రెండో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ సమావేశం దృష్టికి తెచ్చారు. సమావేశంలో వైస్ ఎంపీపీ గంధం ఏసురత్నం, సింగిల్ విండో చైర్మన్ పువ్వాడ వెంకట సుజాత, మండల కో ఆప్షన్ షేక్ కాజా నాయబ్ రసూల్, అధికారులు పాల్గొన్నారు.

బిజెపి పాలనలో దుర్భరంగా మైనార్టీల జీవితాలు

ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ అప్సర్

విశాలాంధ్ర-ఒంగోలు: బిజెపి పాలనలో దేశంలోని మైనార్టీ వర్గాల జీవితాలు మరింత దుర్భరంగా మారాయని ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ అప్సర్ ధ్వజమెత్తారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో ఇన్సాఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఇన్సాఫ్ జిల్లా నాయకులు ఎస్డి సర్దార్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అప్సర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మైనార్టీల పట్ల చిన్నచూపు చూస్తుందన్నారు. గతంలో మైనార్టీల విద్యకు రూ.160 కోట్లు కేటాయిస్తే ఈ ఏడాది మాత్రం కేవలం రూ.10 కోట్లు కేటాయించి తన వివక్షను బహిర్గతం చేసిందన్నారు. అంతేకాకుండా వక్ఫ్ బోర్డు ను రద్దు చేస్తానని ప్రకటనలు గుప్పిస్తుందన్నారు. అలాగే రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం కూడా ముస్లిలకు తీరని ద్రోహం చేసిందన్నారు. ఇచ్చిన ఒక హామీని అమలు చేయలేదన్నారు. రంజాన్ తోఫా వంటి పథకాలను రద్దు చేసింది అన్నారు. రానున్న ఎన్నికలలో కేంద్రంలోని బిజెపిని, రాష్ట్రంలోని వైసిపిని బంగాళాఖాతంలో నెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ జిల్లా నాయకులు సయ్యద్ యాసిన్, సలార్, యస్.డి.మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : టీడీపీ ఇన్‌చార్జి మరియు మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమర శంఖారావం సభను జయప్రదం చేయాలని టీడీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కనిగిరి పట్టణంలోని నేడు కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని సివిఎన్ పురం రోడ్డు వద్ద ఉన్న టిట్కో గృహాల వద్ద జరిగే భారీ బహిరంగ సభకు చంద్రబాబు నాయుడు కనిగిరి విచ్చేయుచున్న సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, వేలాది సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని గాయం తిరుపతిరెడ్డి కోరారు.

సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని దోర్నాల మండల బిజెపి అధ్యక్షుడు సూరవరం గండి వీరారెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని రామచంద్ర కోట, కటకాని పల్లి, గ్రామాలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో నాసర్‌రెడ్డి అధ్యక్షతన సంకల్ప యాత్ర సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో నాసర్‌రెడ్డి, తాసిల్దార్ వేణు గోపాలరావు, వ్యవసాయ అధికారి, జవహర్లాల్ నాయక్, ఎం ఈ ఓ మస్తాన్ నాయక్, ఉపాధి పథకం ఏపీఓ అన్నపూర్ణ, పశు వైద్యాధికారి డాక్టర్ ఆదిమూలపు అరుణ్, చింతల వైద్యాధికారి డాక్టర్ సాయి ప్రశాంతి , రామ చంద్ర కోట సర్పంచి దర్శనం యాహోబ్, కటకాని పల్లి సర్పంచ్ పిక్కిలి కోటిలింగం, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకుడు బొచ్చు మల్లారెడ్డి, వెన్న అల్లు రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

జి.సి.టి.ఏ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-దర్శి : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గవర్నమెంట్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా ఎస్. సావిత్రి జి.సి.టి.ఏ క్యాలెండరును గురువారం ఆవిష్కరించారు. కాలేజీ అభివృద్ధి కృషి చేస్తున్న అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జి.సి.టి.ఏ మెంబర్స్ కే.రవీంద్ర, డా.ఎం. రామచంద్రయ్య, సైన్స్, ఆర్ట్స్ వైస్-ప్రిన్సిపాల్స్ డా. ఎన్.వి. రమణ, డా.కె. ప్రభుదాస్, సీనియర్ లెక్చరర్ డా. జి. హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కనిగిరి : సార్వత్రిక ఎన్నికల శంఖారావంలో భాగంగా కనిగిరిలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రా ..కదలిరా.. బహిరంగ సభను జయప్రదం చేయాలని ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మినేని వెంకటరెడ్డి గురువారం అన్నారు . టీడీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, వేలాది సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు.

24వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె

విశాలాంధ్ర-మార్కాపురం : న్యాయసమ్మతమైన తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె కార్యక్రమం గురువారానికి 24వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆందోళన కారులకు మద్దతుగా జనసేనపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్ దీక్షా శిబిరాన్ని సందర్శించి అంగన్‌వాడీలకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 24 రోజులుగా శాంతియుతంగా తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం అమానుషమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ, కార్యక్రమాల విజయవంతంలో అంగన్‌వాడీల పాత్ర మరువలేనిదని అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో చాలీచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అంగన్‌వాడీలు తమ జీవితాలను ఎలా నెట్టుకొస్తారని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అంగన్‌వాడీలకు ఉపాధ్యాయులు మద్దతు

విశాలాంధ్ర-వెలిగండ్ల : అంగన్‌వాడీలకు ఉపాధ్యాయులు అండగా ఉంటారని యుటిఎఫ్ సీనియర్ నాయకులు సిహెచ్ ఆంజనేయులు తెలిపారు. గురువారం మండలంలో అంగన్‌వాడీల సమ్మెలో యూనియన్ నాయకురాలు అనురాధ ఆధ్వర్యంలో వినూతన రీతిలో నిరసన నిద్రపోతూ చేపట్టారు వీరికి యుటిఎఫ్ బృందం మద్దతు తెలుపుతూ యుటిఎఫ్ నాయకులు వీరాంజనేయులు మాట్లాడుతూ 500 రూపాయల నుంచి జీతం తీసుకుంటూ మాకున్న సిపిఎస్ విధానాన్ని 2004లో రద్దు చేసిన కేంద్ర బిజెపి ప్రభుత్వం అలాగే రాష్ట్రాలు సిపిఎస్ మీద మద్దతు తెలుపయని ఆంధ్రాలో అనేక పోరాటాల చేస్తుంటే ప్రభుత్వం ఉపాధ్యాయుల పైన ఉక్కు పాదం మోపిందని తెలిపారు ఈ క్రమంలో అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు సిఎస్పురం మండల యుటిఎఫ్ నాయకులు సి యస్‌పురం అంగన్వాడి శాఖకు పదివేల రూపాయలు విరాళం అందజేశారు ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సిఎస్పురం మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకట్రావు, ఎస్.కె పాదుషా, కొండయ్య సిఐటియు నాయకులు రాయల మాలకొండయ్య, అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు పెద్దక్క, నారాయణమ్మ విజయలక్ష్మి, మమత, కాశమ్మ, రమాదేవి, అరుణ, సలోమి, తిరుపతమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య శ్రీరాముని అక్షింతలు పంపిణీ

విశాలాంధ్ర - వేటపాలెం : మండలం పరిధిలోని రామన్నపేటలో వేంచేసివున్న శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి ఆలయంలో జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరాముని అక్షింతలు ఏపీ పండితులు పురోహితులు అర్చకులు దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు చల్లా రామారావు అందజేశారు.ఈనెల 22 తేదీ అయోధ్య శ్రీరాముని కార్యక్రమము జరుగుతున్న సందర్భంగా ప్రతి ఒక్క హిందూ కుటుంబ సభ్యులు వారి ఇంటి వద్ద ఐదు దీపాలు వెలిగించి పూజ కార్యక్రమం జరపాల న్నారు.అనంతరం వేద మంత్రములతో అక్షింతలు అయ్యప్ప స్వాములకు భక్తులకు ఇచ్చి వారిని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా సుమారు 500 వందల కుటుంబాలు వారికి తలంబ్రాలు ఇవ్వడం జరిగింది. బాపయ్య నగర్‌లోని గౌరాబత్తుని సుధాకర్ వారి ఇంటి వద్ద అనేకమంది భక్తులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమములో జిల్లా దేవాంగా సంక్షేమ సంఘం మహిళ అధ్యక్షులు,వేటపాలెం జెడ్పీటీసీ బండ్ల తిరుమలా దేవి,దేవాంగ సంక్షేమ సంఘం అసోసియేటెడ్ ప్రెసిడెంట్ బండ్ల బాబు,ప్రధాన కార్యదర్శి యారసు అరుణ్ బాబు,గుత్తి సదాశివరావు, బులుసుల రామలింగం,రామలక్ష్మి, విజయ, ఆదిలక్ష్మి,రేణుక,రాధ, ప్రసన్న లక్ష్మి,అంబిక, పార్వతి,బండారు ప్రసాద్, వోలుకుల శ్రీనివాసరావు,కుర్మా కుమారస్వామి, శ్రీనివాసరావు, మదన, ఆనందరావు,మల్లికార్జునరావు పాల్గొన్నారు.

చంద్రబాబు సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి మరియు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమర శంఖారావం సభను జయప్రదం చేయాలని టీడీపీ నాయకులు గంటా శ్రీనివాసులురెడ్డి (రైల్వే కాంట్రాక్టర్) (బెంగళూరు) తెలిపారు. గంటా శ్రీనివాసు లురెడ్డి మాట్లాడుతూ కనిగిరి పట్టణంలోని నేడు కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని సిఎస్ పురం రోడ్డు వద్ద ఉన్న టిట్కో గృహాల వద్ద జరిగే భారీ బహిరంగ సభకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు.

రేపల్లె ఎమ్మెల్యే టికెట్‌పై పార్టీ శ్రేణుల్లో సందిగ్ధం

- ఎంపీ మోపిదేవికే టిక్కెట్ అంటూ ప్రచారం
- కాబోయే ఎమ్మెల్యే మోపిదేవి అంటూ నినాదాలతో అలజడి
- డాక్టర్ గణేష్.... కార్యకర్త...? సమన్వయకర్తా....! అంటూ సందేశం

విశాలాంధ్ర - రేపల్లె : వాడేవడు...వీడేవడన్న...మోపిదేవికి అడ్డేవడన్న.. రేపల్లె గడ్డ...మోపిదేవి అడ్డా..రేపల్లెకు కాబోయే ఎమ్మెల్యే మోపిదేవి అంటూ నూతన సంవత్సరం సందర్భంగా వైసీపీ నాయకులు చేసిన నినాదాలు నియోజకవర్గంలో దుమారం రేపాయి.ఎంపీ మోపిదేవికి శుభాకాంక్షలు చెప్పేందుకు వచ్చిన పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్దఎత్తునపై నినాదాలు చేయటంతో రేపల్లె అసెంబ్లీ టిక్కెట్టుపై భిన్నవాదనలు వినిపిస్తున్నాయి. సాక్షాత్తు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి,సిట్టింగ్ ఎంపీ మోపిదేవి వెంకటరమణ స్థానంలో డాక్టర్ ఈవూరి గణేష్‌ను సమన్వయకర్తగా నియమించారు. ఎంపీ మోపిదేవి సమక్షంలో తన అభిమానులు నినాదాలు చేస్తున్న కనీసం వారించక పోవటం,డాక్టర్ గణేష్ చెరుకుపల్లిలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకల్లో నగరం నిజాంపట్నం,రేపల్లె మండలాలకు చెందిన వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నాక పోవటం ప్రజల్లో సీటుపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.సమన్వయకర్తగా గణేష్ ఎంపికైన నాటి నుండి వైసీపీ పార్టీ శ్రేణులు ముఖ్యంగా మోపిదేవి అభిమానులు డాక్టర్ గణేష్‌కు సహకరించేది లేదని స్పష్టం చేస్తున్నారు. కొంతకాలం ఎంపీ మోపిదేవి కూడా గణేష్‌కు అంటీ ముట్టనట్లు వ్యవహరించారు.పార్టీ అధిష్టాన నిర్ణయం తనకు శిరోధార్యం అంటూనే కొన్ని సమావేశాలలో మోపిదేవి తన అసంతృప్తిని వ్యక్తం చేశారు.డాక్టర్ గణేష్ సమన్వయ కర్తగా భాధ్యతలు స్వీకరించిన నాటి నుండి పెద్దల సూచనల మేరకు పరిచయ కార్యక్రమం పేరుతో నియోజకవర్గంలోని ద్వితీయశ్రేణి నాయకుల ఇళ్లకు వెళ్లి తనకు సహకరించాలని వేడుకున్నారు. మోపిదేవి అభిమానులు కొందరు నటించగా మరికొందరు ముఖం చాటేశారు.ఈ నేపథ్యంలో మోపిదేవి వెంకటరమణ మరోసారి పార్టీ శ్రేణుల పరిచయ కార్యక్రమం పేరుతో డిసెంబర్ 27న పట్టణంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సైతం గణేష్ సాక్షిగా పార్టీ ద్వితీయ శ్రేణి నాయకత్వంపై మోపిదేవి అసహనం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నూతన సంవత్సరం సందర్భంగా మోపిదేవి ఇంట్లో ఆయన సమక్షంలో వాడేవడు.. వీడేవడన్న..మోపిదేవికి అడ్డేవడన్న అంటూ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో దుమారం రేపాయి. మోపిదేవి అభిమానులు చేసిన వ్యాఖ్యలు అధిష్ఠానం వద్దకు చేరాయనే చర్చ సాగుతోంది. గణేష్‌ను సమన్వయ కర్తగా నియమించినా,మరో ప్రక్క పార్టీ శ్రేణులు విభేదించటం వెనుక అంతర్యం ఎంటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.అయితే గణేష్ అభ్యర్థిత్వన్ని ఒప్పుకొని పార్టీలో నాయకులు, మోపిదేవి అభిమానులు ఏ మేరకు సహకరిస్తారనేది ప్రశ్నార్థకంగా ఉంది. డాక్టర్ గణేష్‌ను అభ్యర్థిగా ప్రకటించి దాదాపు యభై రోజులైనప్పటికీ నియోజకవర్గంలోని పార్టీ పెద్దలు ఆయనతో అంటి అంటనట్టుగా ఉండటం పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. అభ్యర్థి ఎవరైనా పార్టీని దృష్టిలో ఉంచుకొని కలిసి కట్టుగా పనిచేసి గణేష్ విజయాన్ని చేకూర్చాలని మోపిదేవి వెంకటరమణ రావు బాహాటంగా చెబుతున్నప్పటికీ పార్టీలోని నాయకులు కార్యకర్తలు అసంతృప్తితో ఉన్నారనేది వాస్తవం. ప్రజల్లో ఉన్న అపోహలు తొలిగి పొయ్యే విధంగా అధిష్ఠానం సమన్వయకర్తను కాకుండా అభ్యర్థిని ప్రకటించాల్సిన అవసరం ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

24వ రోజుకు అంగన్‌వాడీల నిరసన

విశాలాంధ్ర- టంగుటూరు: మండల కేంద్రంలోని స్థానిక పంచాయితీ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మె 24వరోజుకు చేరుకుంది. ఈ నిరసన కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు మాట్లాడుతూ ప్రభుత్వం మా న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించకుండా అధికార జులుం ప్రయోగించి ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తున్నారు. ఎంత అణచివేసిన వెనుకకు తగ్గే ప్రసక్తి లేదని, మునుముందు తీవ్రతరం చేస్తామని అన్నారు. అంగన్‌వాడీల దీక్షాశిబిరంలో పాల్గొన్న సిఐటియు జిల్లాఉపాధ్యక్షులు టంగుటూరి రాము మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రాకముందు నేను విన్నాను నేను ఉన్నాను అని చెప్పి ప్రజలను మోసంచేశాడు, ఇప్పుడు వినిపించడం లేదా అంగన్‌వాడీల అర్తనాదాలు అని ప్రశ్నించారు. కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు మోజెస్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం మొండివైఖరిని ప్రదర్శించడం మంచికాదు, రాబోయే ఎన్నికలలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బెల్లం శేషమ్మ, రత్నకుమారి, సుభాషిణి, పలువురు అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను విడుదల చేయాలి

-ఎఐఎఫ్‌టియు(న్యూ) డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు: మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని ఎఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర అధ్యక్షులు సి పెద్దన్న, రాష్ట్ర కార్యదర్శి జె కిషోర్‌బాబు, కోశాధికారి డివిఎన్ స్వామి కమిటీ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 26వ తేదీ నుంచి మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తున్నా రన్నారు. జనవరి 2వ తేదీన చర్చలకు పిలిచిన ప్రభుత్వం సమస్యలను పరిష్కరించి సమ్మెను నివారిస్తుందని ఆశించిన వారు భంగపడ్డారన్నారు. ఆర్థిక పరమైన డిమాండ్లను గానీ, సర్వీసులను క్రమబద్ధీకరించే అంశం గానీ - ఏ ఒక్క డిమాండునూ పరిష్కరించని కారణంగా - మిగిలిన కార్మిక సంఘాల వారు కూడా నిన్నటి నుండి సమ్మెలోకి దిగడంతో రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్లలోనూ, మున్సిపాలిటీలలోను, నగర పంచాయతీలలోను సమ్మె సంపూర్ణంగా మొదలైందన్నారు. రోజురోజుకు నిత్యావసర సరుకుల ధరలు పెరిగి పోతున్నాయని, బియ్యం కిలో రూ "60 నుంచి 70 తాకగా కందిపప్పు కిలో 200 కి చేరిందని,ఏ కాయగూర కూడా కిలో 60 70 రూపాయలకి తక్కువ దొరకని పరిస్థితి. కోడిగుడ్డు ధర 7 నుంచి 8 రూపాయలకు చికెన్ ధర 200-250 రూ" మధ్య నడుస్తోందన్నారు. మున్సిపాలిటీలలో ప్రధానంగా శానిటేషన్ పనుల్లో, ఇంజనీరింగ్ విభాగాల్లో, వాహన డ్రైవర్ల వంటి కాయగష్టం చేసే శ్రమజీవులలో అత్యధిక భాగం తాత్కాలిక, కాంట్రాక్టు ప్రాతిపదికనే పనిచేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం ఆప్కాస్ పేరుతో తనే ఔట్సోర్సింగ్ ఏజెన్సీగా పని చేస్తున్నదే తప్ప కార్మికుల సర్వీసులను క్రమబద్ధీకరించకుండా తక్కువ వేతనాలకే చాకిరీ చేయించుకుంటున్నది.జగన్ ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన ఏ హామీని కూడా అమలు పరచడానికి సిద్ధపడని ఫలితమే నేటి మున్సిపల్ కార్మికుల సమ్మె అన్నారు. ప్రభుత్వ అధికారులు, వైయస్సార్ సిపి నాయకులు కార్మికులకు పోటీగా కొందరిని పనులకు దించి సమ్మెను విఫలం చేయ ప్రయత్నించి- అడ్డుకున్న కార్మికులను పలుచోట్ల అరెస్టులకు పూనుకుందన్నారు. ప్రభుత్వ వైఖరిని ఏఐఎఫ్టియూ(న్యూ) తీవ్రంగా ఖండిస్తోంది. చెత్త పేరుకుపోయి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం దృష్ట్యా సమ్మెను పరిష్కరించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.

నిరాశ్రయుడికి అంత్యక్రియలు

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలో ఎక్కడినుండి వచ్చారో అయినవారు ఆదరించే వారు లేక ఎన్నో ఇబ్బందులు దాటుకొని గిద్దలూరుకు వచ్చి రిక్షా తొక్కుకుంటూ జీవనం సాగిస్తూ ఉండేవాడు. కొద్ది రోజులుగా ఆరోగ్యం బాగాలేక మరియు వయసు మీద పడడంతో రిక్షా తొక్కలేని పరిస్థితిలో ఇబ్బందులు పడుతుండేవాడు. కొద్ది రోజులు వేరే అనాధాశ్రమాలకు వెళ్లి అక్కడ ఉండలేక వెనక్కి వచ్చారని సగిలేటి దగ్గర నంద్యాల రోడ్‌లో ఉన్న అక్కడి ప్రజలు తెలిపారు. నిన్నటి సాయంత్రం నీరసంగా ఉండి నంద్యాల రోడ్‌లో పడిపోతే పోలీసుల సహాయంతో 108 ద్వారా పిఆర్ కాలనీలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడం జరిగినది. రాత్రి 8 గంటల తర్వాత చికిత్స పొందుతూ మరణించారని వైద్యులు నిర్ధారించారన్నారు. ఎమ్ ఆర్ సేవా సంస్థ వ్యవస్థాపకులు మణికంఠ, తిరుమల టింబర్ డిపో యజమాని షేక్ షబ్బీర్, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దత్తాత్రేయ ఆచారి, ఓబయ్య, గురయ్య, కోటి, పాస్టర్ జయరాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌ను కలిసిన ఎంపీపీ పోరెడ్డి

విశాలాంధ్ర-మార్కాపురం : నూతన సబ్ కలెక్టర్ రాహుల్ మీనాను గురువారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడిన పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం డివిజన్లో అనేక రకాలుగా ప్రజలు రెవెన్యూ పరమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు.

ఆసక్తి రేకెత్తిస్తున్న కోటపాటి జనార్దన్ ఫ్లెక్సీలు

విశాలాంధ్ర-కనిగిరి : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోటపాటి జనార్దన్ రావు రా.. కదలిరా.. బహిరంగ సభకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ఆసక్తి రేపుతున్నాయి. రాష్ట్ర భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్న తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి స్వాగతం పలుకుతూ ఏర్పాటుచేసిన తోరణాలు ఆకర్షణగా నిలిచాయి. కనిగిరి నియోజకవర్గంలో సుపరిచితులైన కోటపాటి జనార్దన్ రావు కందుకూరు నియోజకవర్గంలో కూడా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం మంచి విషయమని ప్రజల అభిప్రాయపడుతున్నారు. సౌమ్యులు, మృదుస్వభావి, తెలుగుదేశం పార్టీ అభివృద్ధిని కోరుకునే వ్యక్తిగా కోటపాటి జనార్దన్ రావు ప్రజల్లో గుర్తింపు ఉందని కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా అధిష్టానం అవకాశం ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

జగన్ పై వ్యతిరేకతతోనే ఎమ్మెల్యేల స్థానాలు మార్పు

తెదేపా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నూకసాని బాలాజీ

విశాలాంధ్ర-కనిగిరి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత, అసంతృప్తిని కప్పిపుచ్చుకోవడానికే ఎమ్మెల్యేల, ఎంపీల స్థానాలు మారుస్తున్నారని.. తెదేపా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నూకసాని బాలాజీ ఆరోపించారు. గురువారం కనిగిరి అమరావతి మైదానంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగున్నర ఏళ్ళు పాలన సాగించిన ఎమ్మెల్యేలపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా చిత్తుచిత్తుగా ఓడిపోతుందన్నారు. ప్రజలందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇచ్చి కనిగిరిలో శుక్రవారం జరిగే రా.. కదలిరా.. మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.:

పొర్లు దండాలతో మునిసిపల్ కార్మికుల నిరసన

విశాలాంధ్ర-మార్కాపురం : ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వడంతో పాటు అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మునిసిపల్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన సమ్మె ఉధృతస్థాయికి చేరుకుంది. అందులో భాగంగా కార్మికులు గురువారం స్థానిక మునిసిపల్ కార్యాలయం వద్ద పొర్లు దండాలతో రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా పారిశుద్ధ్య కార్మిక సంగం అధ్యక్షులు అందె నాసరయ్య మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే ఔట్ సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తానని పదేపదే వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన జగన్ అనంతరం ఏ ఒక్క కాంట్రాక్ట్ కార్మికున్ని కూడా రెగ్యులర్ చేయకపోగా అనేక రకాల ఆంక్షలు విధిస్తున్నారని విమర్శిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి ఎస్‌కె కాశిం, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు డీకెఎం రఫి, సీపీఎం పట్టణ కార్యదర్శి డి సోమయ్య, పారిశుద్ధ్య కార్మిక సంఘం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వేమా వెంకటేశ్వర్లు, హరి, తదితరులు పాల్గొన్నారు.

అణచాలని చూస్తే మరింత ఉధృతం చేస్తాం

- అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- ఇచ్చిన హామీలను తీర్చలేని ముఖ్యమంత్రి జగన్
- తెలుగు నాడు అంగన్వాడీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఆచంట సునీత ధ్వజం

విశాలాంధ్ర-ఒంగోలు: అంగన్వాడీల ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తే మరింత ఉధృతంగా పోరాటం చేస్తామని తెలుగు నాడు అంగన్వాడి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఒంగోలులోని కలెక్టరేట్ వద్ద గత 24 రోజులుగా అంగన్వాడీలు నిర్వహిస్తున్న ఉద్యమానికి ఆచంట సునీత మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 1లక్ష 5వేల మంది అంగన్వాడీలు ఉన్నారు. పాదయాత్ర సందర్భంగా జగన్ ఇచ్చిన హామీలను ఒక్కటి అమలు చేయలేదన్నారు. తమ అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీల జీతాలు పెంచుతామని, దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని జగన్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే గత నాలుగున్నర సంవత్సరాలు కాలంగా ఒక హామీని పరిష్కరించలేదన్నారు. దిక్కుతోచని స్థితిలో అంగన్వాడీలు రోడ్లపైకి వచ్చి ఉద్యమం చేస్తున్నారన్నారు. అంగన్వాడీలపై వైసీపీ నేతల వేధింపులు రోజురోజుకు పెరుగుతున్నాయి అన్నారు. కొండెపి నియోజకవర్గంలో అంగన్వాడీ కార్యకర్త హనుమాయమును ట్రాక్టర్ తో వైసీపీ నేతలు గుద్దించి చంపిన మంత్రి గాని, ముఖ్యమంత్రి గాని కనీస స్పందన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము గొంతెమ్మ కోరికలు అడగటం లేదన్నారు. లోటస్ ప్లాంట్లలను, వందల ఎకరాల భూములను తామేమి ఇవ్వమనటం లేదన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయమంటున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు దృష్టికి సమస్యలను తీసుకుపోయి మేనిఫెస్టోలో అంగన్వాడిన సమస్యలు ఉండేలా చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలోటిడిపి మహిళా నేతలు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

రెండో రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల సమ్మె

విశాలాంధ్ర - రేపల్లె : మున్సిపల్ కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీలనిచ్చి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి మోసం చేశారని సిపిఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ ఆరోపించారు.తమ డిమాండ్లను అమలు చేయాలని రేపల్లె మున్సిపల్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం రెండవ రోజుకు చేరింది.సమ్మె శిబిరాన్ని సందర్శించిన ఆయన సంఘీభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలపై చర్చించేందుకు యూనియన్ నాయకులను పిలిచిన మంత్రులు ప్రధానమైన సమస్యలపై చర్చించకుండా దాటవేసే విధానాన్ని చూపడంపట్ల ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు.మంత్రులు మాట్లాడకుండా సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని చెప్పడం విచారకరమన్నారు.ప్రభుత్వం దిగొచ్చేవరకు సమ్మె కొనసాగించాలని బాలాజీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి.నాగాంజనేయులు,సిరంశెట్టి శ్రీనివాసరావు,ముత్యాల దుర్గారావు, సత్యవతి,కుసుమా,దుర్గ,సరస్వతి, వసంత తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీకి పట్టుబడ్డ దర్శి ఎస్ఐ డి రామకృష్ణ

విశాలాంధ్ర-దర్శి : దర్శి ఎస్ఐగా పనిచేస్తున్న డి రామకృష్ణ ఏసీబీ అధికారులకు 20వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. కె.వి. రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏసీబీ డీఎస్పీ వి శ్రీనివాసరావు దాడి చేసినట్టు తెలిపారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దర్శి పట్టణానికి చెందిన శేషం రమణయ్య, శేషం చిన్న రమణయ్య, శేషం వెంకటేశ్వర్లు 2022లో మర్డర్ కేసులో ముద్దాయిలని చెప్పారు. వీరిలో ఇద్దరి పై రౌడీషీట్ తెరిచారు. రౌడీషీట్ తొలగించాలని 2023 డిసెంబర్ 14వ తేదీన శేషం రమణయ్య హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు అదే సంవత్సరం జిల్లా ఎస్పీ మల్లిక గార్గ్‌కి ఆదేశాలు వచ్చాయి. దర్శి ఎస్ఐ రామకృష్ణని కౌంటర్ దాఖలు చెయ్యాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. నిందితుడు రమణయ్య ఎస్ఐ ఆశ్రయించారు కౌంటర్ దాఖలా చేయాలంటే 20 వేల రూపాయలు ఇవ్వాలని తెలిపారు. ఒంగోలు ఏసీబీ వారికి అప్పటికే ఏసిబి డైరెక్టర్ వద్దనుండి ఆదేశాలు రావడంతో జిల్లా ఏసీబీ అధికారులు రంగంలోని దిగారు. గురువారం ఉదయం ఫిర్యాది శేషం రమణయ్య ఎస్సైని కలిసి మాట్లాడారు. డబ్బులు తీసుకువచ్చామని రమణ నేను ఎస్సై డి రామకృష్ణ అడిగారు రమణయ్య ఎస్సై కి 20 వేల రూపాయల నగదును అందజేశారు. ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు.

పంచానామ నిర్వహించారు. 20 వేల రూపాయలను ఎస్ఐ ఎడమవైపు జేబులో ఉన్న డబ్బును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత ఫైలను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. కేసు నమోదు చేసి నెల్లూరు ఏసీబీ కోర్టులో హాజరుపరి చినట్లు తెలిపారు.

అధికారులు లంచ్ ఇవ్వాలని వేధిస్తుంటే 14400 కి కాల్ చేయాలని కాల్ చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని డిఎస్పీ తెలిపారు. ఈ దాడిలో ఇన్స్పెక్టర్ అపర్ణ, సిహెచ్ శేషు, మరియు సిబ్బందిపాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

నోటీసులను దగ్ధం చేసిన అంగన్‌వాడీలు

విశాలాంధ్ర-రేపల్లె : అంగనవాడీలు ఈనెల 5వ తేదీలోపు విధుల్లోకి చేరకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామంటూ ప్రభుత్వం జారీ చేసిన నోటీసులను దగ్ధం చేసి ప్రభుత్వ బెదిరింపులకు తగ్గేదే లేదంటూ అంగన్వాడీలు తేల్చి చెప్పారు.అంగన్వాడీల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రేపల్లె తాలూకా కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె 24 రోజుకు చేరుకుంది.సమ్మెలో భాగంగా గురువారం అంగన్వాడీలు,ఏఐటియుసి నాయకులు సమ్మె శిబిరం వద్ద ప్రభుత్వం జారీ చేసిన నోటీసులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు పి. నాగాంజనేయులు మాట్లాడుతూ అంగన్వాడీలు ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు చేయాలని గత 24 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికి చలనం కలగడం లేదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం 5వ తేదీలోపు విధులకు హాజరు కాకపోతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామంటూ నోటీసులు జారీ చేయడాన్ని ఏఐటియుసి తీవ్రంగా ఖండిస్తుందన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసేవరకు తగ్గేదేలేదని సమ్మె కొనసాగించి తీరుతామని నాగాంజనేయులు హెచ్చరించారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం సంఘీభావం

తాలూకా కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మెకు రేపల్లె తాలూకా భవన నిర్మాణ కార్మిక సంఘం సంపూర్ణ సంఘీభావం వ్యక్తం చేసింది.సంఘ నాయకులు గొట్టుముక్కల శ్రీమన్నారాయణ, శ్రీనివాసరావు, రమేష్‌కృష్ణ శిబిరాన్ని సందర్శించి తమ మద్దతు తెలిపారు. అసోసియేషన్ జిల్లా కన్వీనర్ , కనకదుర్గ, ధనలక్ష్మీ, పర మేశ్వరి, చిట్టి దుర్గ, ,ఆషా రాణి, ఎ. పి చేతివృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టుముక్కల బాలాజీ పాల్గొన్నారు.